క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

సంజామల: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని సీఐ జయచంద్ర కోరారు. శనివారం కానాల, నొస్సం గ్రామాలలో ఎస్ఐ రమేష్ రెడ్డితో కలసి సీఐ జయచంద్ర పర్యటించారు. సీఐ మాట్లడుతూ ఎన్నికల సందర్భంగా అల్లర్లు, గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినయోగించకోవాలని ప్రజలకు సూచించారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి


గూటుపల్లె లో ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

బేతంచెర్ల: ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతిస్తూ పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో శనివారం ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ముందుగా పెద్ద రాజు స్వామి దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

- బేతంచెర్ల పట్టణ పరిధిలోని శేషారెడ్డి నగర్, ధరణి టౌన్ షిప్, సుబ్బారెడ్డి నగర్‌లో శనివారం కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజుతో కలిసి నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చైర్మన్ ప్రజలను కోరారు.

ముగ్గురిపై కేసు నమోదు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రి పల్లె, ఇటిక్యాలకు చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ గోపీనాథ్‌రెడ్డి శనివారం తెలిపారు. ఇటిక్యాలకు చెందిన నాగ మల్లికార్జున తాడిపత్రి నుంచి స్వగ్రామానికి బస్సులో వస్తున్నాడు. తన స్నేహితురాలు పక్క సీటులో కూర్చున్నాడనే విషయంలో కనకాద్రిపల్లెకు చెందిన కార్తీక్, దస్తగిరి, ఇటిక్యాలకు చెందిన నరేంద్రరెడ్డి... నాగమల్లికార్జునపై దాడి చేశారు. కులం పేరుతో దూషించి చంపుతామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో జైలు శిక్ష

కోవెలకుంట్ల:మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి శనివారం జైలు శిక్ష పడింది. సీఐ జయచంద్ర అందించిన సమాచారం మేరకు మండలంలోని కంపమల్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల మద్యంతాగి బైక్‌పై వెళ్తుండగా పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ కేసు నమోదు చేశారు. అతడిని కోర్టులో హాజరు పరుచగా మేజిస్ట్రేట్ అబ్దుల్ రహిమాన్ రూ. 2వేలు జరిమానా, నెల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

పట్టణంలో పోలీసు కవాతు



డోన్ టౌన్ : త్వరలో జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును శాంతియుతంగా, ధైర్యంగా వినియోగించుకోవాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ట్రైనింగ్ డీఎస్పీ రఘువీర్ సూచించారు. హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ పోలీసులతో కలిసి శనివారం పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ అస్రార్ బాషా ఆధ్వర్యంలో కొండపేట జెండా కట్ట వరకు కవాతు నిర్వహించారు. అనంతరం జెండా కట్ట వద్ద ప్రజలతో సమావేశమై ఓటు హక్కు ప్రాముఖ్యతను డీఎస్పీ వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

డోన్ టౌన్ : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పట్టణ సమీపంలోని రుద్రాక్ష గుట్టపై ఇటీవల నూతనంగా నిర్మించిన జ్యోతిరావుపూలే బాలికల పాఠశాల్లో జరిగిన ఈ ప్రవేశ పరీక్షలకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నలుమూల ప్రాంతాల నుండి దాదాపు ఆరు వందల మంది పైగా విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.

ప్రశాంతంగా పాలిసెట్

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో శనివారం జరిగిన పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఐటీఐ, సుమేధా ఇంగ్లిష్ మీడియం, సెంట్‌ఆన్స్, రీడ్ జూనియర్ కళాశాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఉదయం 11 నుంచి 1 వరకు జరిగింది.

అనాథాశ్రమానికి వృద్ధురాలు

డోన్ టౌన్ : అనాథ వృద్ధురాలిని శనివారం స్ఫూర్తి సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అనాథ్ర ఆశ్రమంలో చేర్పించారు. పట్టణంలోని గుత్తి రోడ్డులోని అమ్మ హోటల్ వద్ద కొన్ని రోజులుగా వృద్ధురాలు దీనంగా ఉండగా స్థానికులు స్ఫూర్తి సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఎవరూలేని రాములమ్మ కోడుమూరుకు చెందిన వృద్ధురాలిగా గుర్తించిన సభ్యులు అనాథ ఆశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు.


మంత్రిని ఆశీర్వదిస్తున్న ముస్లిం మతపెద్దలు


వైఎస్సార్‌సీపీలో చేరిన ఊటకొండ టీడీపీనాయకులు


మంత్రితో సెల్ఫీ తీసుకుంటున్న యువతి


మంత్రి సమక్షంలోవైఎస్సార్‌సీపీలో చేరిన టీఆర్ కాలని వాసులు

మంత్రి బుగ్గనకు నీరాజనం!

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రికి జనం నీరాజనం పలికారు. మహిళలు హారతులు పట్టి తిలకందిద్ది స్వాగతించారు. ఆయా కాలనీల్లో మంత్రిపై ప్రజలు పూల వర్షం కురిపించారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వేగేట్ల మధ్య ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మంత్రి బుగ్గన పూలమార్కెట్, పాతపేట, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక అమ్మవారిశాలలో కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగయ్య, సంగాల వెంకు, కోట్రికె వెంకు, జొన్నలగడ్డ శ్రీను, బచ్చు గుప్త, మిట్టా రవికుమార్, పాలుట్ల ర ఘురాంలు మంత్రికి స్వామి వివేకానంద పుస్తకాన్ని బహూకరించారు. పాతపేటలో ముస్లిం నాయకులు అబ్దుల్ రియాజ్‌ఖాన్, అక్బర్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు మంత్రిని సత్కరించి ఎన్నికల్లో గెలవాలని ఆశీస్సులు అందజేశారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ... ప్రజలకు అభివాదం చేస్తూ మంత్రి ముందుకు సాగారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి బుగ్గన కోరారు.

అదేవిధంగా సాయంత్రం తారకరామనగర్, ఇందిరా నగర్ ప్రాంతాల్లో కౌన్సిలర్లు రవిరెడ్డి, సుంకన్న,గొల్ల వెంకట్రాముడు, మేకల విమల, పాలుట్ల మీనాక్షి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, నాయకులు సెంట్రింగ్ బోయ సుంకన్న ఆధ్వర్యంలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తారకరామనగర్ టీడీపీకి చెందిన 25 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. అల్లిపీరా, హుసేన్‌పీరా, మిన్నేల్ల, మౌలాలి, మాబుసుభాన్, చాంద్‌బాషా, షరీఫా, కతీజా, హుస్సేన్‌బీ, షర్ఫాన్, రజియా, ఆసీనా, షకీలా, రజాక్, నస్సీన్, మునీర్, అమీనా, ఇమాంమ్, మాబు సాహెబ్, భాషా, మాబుజాన్,అన్వర్‌బాషా,మాంబీ, సుభాన్ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల పరంపర

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలస పరంపర కొనసాగుతూనే ఉంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి క్యూకడుతున్నారు. శనివారం సైతం మంత్రి బుగ్గన సమక్షంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పాతపేటకు చెందిన వలి, ఫరీద్ అనుచరులైన 35 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుప్రసాద్, ఆర్‌ఈ రాజవర్ధన్ ఆధ్వర్యంలో టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో మాధవ్, కాంత్, ధను, తరుణ్, గణేష్, ప్రసాద్, రాజు, మధు, భరత్, నరేష్, మధు, వీరేష్, రాజు, రియాజ్, అరవింద్, నరసింహ, లచ్చు, లోకేష్, యశ్వంత్, నరేష్, మనోజ్, సుదర్శన్, మహేష్‌గౌడ్, బాషా, తిరుమలేష్, హేమంత్, సిద్దు, విజయ్, విష్ణు, వినయ్, మౌలాలి, శశి, జీవన్, శ్రీనివాస్, గణేష్ తదితరులు ఉన్నారు.


మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నుదట తిలకం దిద్దుతున్న మహిళ

శ్రీరాముల దేవాలయం వద్ద...

వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, కౌన్సిలర్ కటిక వేణు, కురుకుంద పద్మావతి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్ ఆధ్వర్యంలో 23 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీకి చెందిన మద్దిలేటి, నరసింహ, రంగ, రాజు, మధు, సుంకన్న, బద్రి, మనోజ్, శేఖర్, వలి, పెద్ద మధు, బాబు, రంగన్న, తమన్న, కంబయ్య, అంజి, శ్రీను, రాఘవేంద్ర, వడ్డె అంజి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

తాడూరు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు....

మంత్రి బుగ్గన సమక్షంలో డోన్ మండలం తాడూరు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు ఆ పార్టీని వైఎస్సార్‌సీపీ కుండవాలు కప్పుకున్నాయి. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు అనుంపల్లె రంగన్న, తాడూరు హనుమంతురెడ్డి, సీపీఎం మాజీ నాయకులు అరవ పెద్దమద్దిలేటి, చిన్న మద్దిలేటి ఆధ్వర్యంలో 30 కుటుంబాల సభ్యులకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అరవ మధు, రోషన్న, సుధాకర్, పెద్ద దస్తగిరి, చిన్న దస్తగిరి, పూజారి సుంకన్న, సూరిబాబు, అంజనయ్య, ప్రకాష్, గురుప్రకాష్, పెద్దిరాజు, అల్లిసాబ్, పీర్‌సాబ్, సుధాకర్, పర్వీన్, పూజారి తిమ్మప్ప, జమ్మన్న, ముక్కెల్ల రంగస్వామి, అరవ రమేష్, మెట్టుపల్లె మారెప్ప, నరసింహ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ప్యాపిలి మండలం, జక్కానకుంట్ల గ్రామస్తులు...

జక్కసానికుంట్ల గ్రామానికి చెందిన నాగేశ్వరయ్య, లింగమయ్య, శివకుమార్, చంద్రశేఖర్, జగదీష్, లింగమూర్తి, పుల్లెం రమణ, పెద్దన్న, కొత్తపల్లె వెంకట్రాముడు, గంగాధర్, మాధవరం సుధాకర్, షేక్ మహమ్మద్ రఫి, నారాయణ, శివయ్య, రామాంజనేయులు, బాలకుళ్లాయి, మద్దిలేటి, రాము, రామక్రిష్ణ, గొల్ల శ్రీరాములు, ఆంజనేయులు, అంబేడ్కర్, వన్నెల్ల, రామాంజనేయులు, గణేష్, వెంకటేష్, చిన్న, మిద్దె రామాంజనేయులు తదితరులకు మంత్రి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పర్వతం శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లె అమర్నాథ్, మేడగాని సురేష్, పర్వతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊటకొండ గ్రామస్తులు...

ఊటకొండ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తలారి రామచంద్రుడు, తలారి మనోహర్, ఈశ్వరయ్య, బజారి, రామసుబ్బారెడ్డి, రాశిపోగుల గిరి, ఎక్కలూరి తిరుపాలు, సుధాకర్, భారిక రామారావు, చిన్న దస్తగిరిగౌడ్, వెంకటేశ్వరరెడ్డితో పాటు మరో పది మంది వైఎస్సార్‌సీలో చేరారు. కార్యక్రమంలో వేమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మద్దయ్య, రామక్రిష్ణ, జయరాముడు, దస్తగిరి, పెద్ద దస్తగిరిగౌడ్, పెద్దపూజెర్ల భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, బోరా మల్లికార్జున రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సిద్దనగట్టు చంద్రశేఖర్‌రెడ్డి, సమీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి బుగ్గన


మంత్రి సమక్షంలో చేరిన జక్కసానికుంట గ్రామస్తులు


వైఎస్సార్‌సీపీలో చేరిన తాడూరు టీడీపీ నాయకులతో మంత్రి

అభివృద్ధిపై చర్చించే దమ్ము..ధైర్యం ఉందా?

- రోడ్‌షోలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ, టీడీపీ ప్రభుత్వాల పరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించే దమ్ము, ధైర్యం టీడీపీ నాయకులకు ఉంటే ఎక్కడ డిబెట్‌కు అయినా సిద్ధమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సవాల్ విసిరారు. శనివారం సాయంత్రం కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డితో కలిసి కల్వటాల, తిమ్మనాయినపేట, నాగిశెట్టిపల్లె, హనుమంతు గుండం, కోటపాడు గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. హారతులు పట్టి, తిలకందిద్ది స్వాగతించారు. యువకులు బాణసంచా కాల్చి కేరింతలు కొట్టారు. ఆయా గ్రామాల్లో వారు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజల మద్దతను ఓర్వలేక టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో గ్రామాల్లో కనివినీ ఎరుగని అభివృద్ధి జరిగిందన్నారు. టీడీపీ నాయకులకు కనిపించకపోతే కంటివెలుగు పథకం కింద ఆపరేషన్ చేయించుకొని చూడాలని ఎద్దేవా చేశారు. కొలిమిగుండ్ల మండలంలో పేదలకు అసైన్‌మెంట్ కింద 8వేల ఎకరాల భూపంపిణీ చేసేందుకు తాము సిద్ధపడితే కడుపు మండి హైకోర్టుకు వెళ్లి అడ్డుకున్న నీచ చరిత్ర మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డిది అని ధ్వజమెత్తారు. సీఎం జగన్ 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నేరవేర్చి ప్రజల మన్నలను పొందారన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టో సైతం జనరంజకంగా ఉందన్నారు. మేనిఫెస్టో చూసి టీడీపీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత పథకం గతంలో రూ.75వేలు ఇస్తుంటే ఇప్పుడు ఏకంగా రూ.1.50 లక్షలకు పెంచారన్నారు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, పింఛన్‌ల పెంపు తదితర పథకాలు పేదల బతుకులు మార్చేలా ఉన్నాయన్నారు. ఏ ప్రభుత్వంలో మంచి జరిగిందో ఆలోచించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాయకులు శివారెడ్డి, కామిని తిమ్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి, బాబూజీ, సుబ్బయ్య, పండ్ల కుమార్‌గౌడ్, బాసు, నారాయణ, గురుస్వామి, ఈశ్వరయ్య, సత్తిగారి రామిరెడ్డి, కృష్ణారెడ్డి, మూల ఈశ్వరరెడ్డి, రామసుబ్బయ్య, ఓబులేసు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్‌కు దిష్టి తీస్తున్న మహిళలు

టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన ఎన్జీఓ కాలనీవాసులతో కాటసాని

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని ఎన్జీఓ కాలనీకి చెందిన 20 టీడీపీ కుటుంబాలు శనివారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్‌హుస్సేన్‌వలి, షేక్ చిన్నహుస్సేన్‌వలి, హుస్సేన్ పీరా, మహమ్మద్‌షరీఫ్, సాదక్‌హుస్సేన్, హసన్, రామకృష్ణ, వెంకటేశ్వరమ్మ, షేక్ సమీ ఉన్నిసా, రమేష్, నట్టల రమేష్ ఆశీర్వాదమ్మ తదితరులకు కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, మధుసూదన్, సుధాకర్, పెద్దన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి


ప్రజలతో మాట్లాడుతున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె: ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందవరంలో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన వారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, ఎంపీటీసీ శ్రీవేణి, నాయకులు పీఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఎల్ తులసిరెడ్డి, ఏవీ చెన్నారెడ్డి, పీఆర్ చిన్ని ఓబులరెడ్డి, దశరథ రామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేషశేయనారెడ్డి, పార్థసారథి రెడ్డి, హరి, రమణ, ఆదిశేషు, పెద్ద వెంకటసుబ్బయ్య, చిన్నవెంకట సుబ్బయ్య, బాలయ్య, వెంకటరమణ, బద్రీ కరీముల్లా, ఆదాం రసూల్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: సీఎం వైఎస్ జగనన్న పాలనలో పార్టీలు, కుల మతాలకు అతీతంగా ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అవుకు పట్టణంలోని ఎస్సార్బీసీ సమీప కాలనీలలో చల్లా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రలకు అందించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ, అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చల్లా ప్రజలను అభ్యర్థించారు. చల్లా ప్రణవ్‌నాథ్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, చల్లా అభిమానులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

- బూత్ ఇన్‌చార్జ్ నియామకంపై ఘర్షణ... కుర్చీలతో కొట్టుకున్న వైనం
- ధర్మవరం సుబ్బారెడ్డి సోదరుడు చిన్న నాగిరెడ్డితో పాటు మరో ఇద్దరికి గాయాలు

ప్యాపిలి/డోన్: సార్వత్రిక ఎన్నికల వేళ డోన్ నియోజకవర్గ ప్రజలు భయపడినట్లే జరిగింది.. 50 ఏళ్లకు పైగా ఫ్యాక్షన్ రాజకీయాలు నడిపి పరస్పరం కత్తులు దూసుకున్న కోట్ల, కేఈ వర్గాలు ఈ ఎన్నికల్లో ఒక్కటి కావడమే డోన్ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కలగూర గంపలా తయారైన టీడీపీ వర్గీయులు పార్టీలో తమ ఆధిపత్యం కోసం తరచుగా ఘర్షణలకు దిగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ప్యాపి లి పట్టణంలో జరిగిన బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశాన్ని కేఈ వర్గీయులైన టీడీపీ బీసీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, ప్యాపిలి మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు, నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయులు రసాభాసాగా మార్చారు. పెద్దపొదిళ్లకు చెందిన ప్రసాద్‌రెడ్డి పేరును బూత్ ఇన్‌చార్జ్‌గా ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నాగేశ్వరరావు, తొప్పెల శ్రీనివాసులు వర్గీయులు ప్రసాద్‌రెడ్డిని పార్టీ కార్యక్రమాల్లో కలుపుకుని పోయేది లేదని తేల్చి చెప్పినట్లు తెలిసింది. దీంతో చిల్లర రాజకీయాలు చేయవద్దని నాగిరెడ్డి వారిపైకి మైక్ విసిరారు. కోట్లకు ప్రధాన అనుచరుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి ఎదుటే పరస్పరం అసభ్య పదజాలంతో దూషించుకుంటూ మైకు, కుర్చీలతో పరస్పరం దాడులకు పాల్పడినట్లు తెలిసింది. ఒక దశలో కేఈ వర్గీయుడైన మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి సోదరుడు చిన్ననాగిరెడ్డిపై చేయి చేసుకోవడంతో పాటు కుర్చీతో దాడి చేసినట్లు తెలిసింది. ఘర్షణను నివారించబోయిన పెద్దపొదిళ్ల ఓబులేసు, చంద్రపల్లి టీడీపీ కార్యకర్త నాగేశ్వరరావుతో పాటు చిన్ననాగిరెడ్డికి గాయాలైనట్లు తెలిసింది. టీడీపీలోని మూడు వర్గాల నుంచి ప్రశాంతంగా ఉన్న ప్యాపలి పట్టణంలో శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కలిగే పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

డోన్‌లో ప్రతీకార దాడి..

ప్యాపిలి పట్టణంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోదరుడు ధర్మారం చిన్ననాగిరెడ్డిపై జరిగిన దాడికి డోన్‌లో ప్రతిదాడికి యత్నించారు. నాగేశ్వరరావు యాదవ్ సోదరుడు రైతుమిత్ర నగర్‌లో నివసిస్తున్న లక్ష్మీనారాయణ యాదవ్ ఇంటిపై సుబ్బారెడ్డి వర్గీయులు శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిని ముందే గ్రహించిన లక్ష్మీనారాయణ కారులో ఇంటి నుంచి పరారయ్యాడు. ఇరువర్గాల మధ్య జరుగుతున్న వరుస సంఘటనలతో ఆ పార్టీ కార్యాలయం వద్దకు వెళ్లేందుకు టీడీపీ కార్యకర్తలు జంకుతున్నారు.

మేనిఫెస్టోపై ప్రజల హర్షం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోపై హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సందర్భంలా కాకుండా గత పథకాలనే ఇంకా మెరుగ్గా అమలు పరుస్తామంటూ సీఎం చెప్పిన తీరను ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారు. చేయూత, రైతుభరోసా, అమ్మఒడి తదితర పథకాల మొత్తాన్ని పెంచడంపై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో నమ్మకంగా సాధ్య, అసాధ్యాలను వివరిస్తూ మేనిఫెస్టో ప్రకటించిన సీఎం జగన్ తీరును రాజకీయ విశ్లేషకులే కాదు సామాన్యులు సైతం అభినందిస్తున్నారు.

మేనిఫెస్టో చాలా బాగుంది



అమలు చేయగలం అనే విషయాలనే స్పష్టంగా తెలిపిన సీఎం జగనన్న మేనిఫెస్టో చాలా బాగుంది. గత ఐదేళ్లలో అమలు పరచిన సంక్షేమ పథకాలకు సంబంధించి చాలా వరకు రెట్టింపు చేశారు. రూ.25వేలలోపు ప్రభుత్వ వేతనం పొందవారికి కూడా ప్రభుత్వ పథకాలు వర్తిస్తామన్న సీఎం నిర్ణయం అభినందనీయం. చేనేత నేస్తం మొత్తం పెంపు సంతోషకరం.

– మేదా సుబ్బయ్య, చేనేత కార్మికుడు, నందివర్గం గ్రామం, బనగానపల్లె

'చేయూత' పెంపు సంతోషకరం



వైఎస్సార్ చేయూత పథకం కింద మహిళలకు రూ.1.50 లక్షలు ప్రకటించడం సంతోషంగా ఉంది. రెట్టింపు పెరుగుతుందని అసలు ఊహించలేదు. ఇంతకు ముందు నాకు నాలుగు విడతల్లో రూ.75 వేలు బ్యాంక్ అకౌంట్‌లో జమ అయ్యాయి. ఈ పథకం మహిళ ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. – చాకలి పుల్లమ్మ, యర్రగుడి, కొలిమిగుండ్ల

రైతులకు అండగా నిలిచిన జగనన్న



సీఎం వైఎస్ జగన్ రైతులకు అండగా నిలిచాడు. రైతు భరోసా రూ.16 వేలు ఇస్తానని చెప్పాడం సంతోషం. గొప్పలకు పోకుండా ఆచితూచి మేనిఫెస్టో విడుదల చేశారు. అందరికీ ఉపయోగపడేలా ఉంది. చేయగలిగనివే చెప్పామన్న జగనన్నతీరు అభినందనీయం.

– పోచా శీలా రెడ్డి, రైతు, మక్కమల్ల గ్రామం, సంజామల

పేదల జీవితాల్లో వెలుగులు నింపారు



సీఎం వైఎస్ జగన్ పేదల జీవితాల్లో వెలుగు నింపారు. 2019 ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు పింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతోపాటు చాలా వరకు ఆ మొత్తాన్ని పెంచారు. గతంలోలాగనే చెప్పనివి కూడా అమలు చేస్తారనే నమ్మకం ఉంది. – కిట్టమ్మ, మాజీ ఎంపీపీ, బేతంచెర్ల

చెప్పారంటే... చేస్తారంతే



సీఎం జగనన్న చెప్పారంటే చేస్తారంతే. జగనన్న మేనిఫెస్టో మహిళల ఆర్థికాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గతంలో చేసిన వాటన్నింటినీ అమలు చేస్తామని చెప్పడం సంతోషకరం. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వకుండా తానేంటో మరోసారి నిరూపించుకున్నారు.

– నాగరాజు, కలచట్ల, ప్యాపిలి మండలం

జనరంజకంగా మేనిఫెస్టో



సీఎం జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో జనరంజకంగా ఉంది. గత పథకాలను ఇంకా మెరుగ్గా అమలు చేస్తామన్న తీరు బాగుంది. అమ్మఒడి, రైతుభరోసా, చేయూత తదిర పథకాల మొత్తాన్ని పెంచడం సంతోషకరం. ఇప్పుడున్న పథకాలు అమలు చేయడమే ఓ గొప్ప విషయం. అన్ని పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి రూపొందించినవే. చాలా సంతృప్తిగా ఉంది.

– తిరుమలరెడ్డి,కోట్రాయి,డోన్ సింగిల్ విండో అధక్షుడు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి


మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ రూరల్ : మండల పరిధిలోని మెద్దెపల్లి, అనుంపల్లి గ్రామాలలో శనివారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి బుగ్గన డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తీరును ఆయన ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, నాయకులు సోమేష్‌యాదవ్, చిరంజీవి, ఎద్దుపెంట సర్పంచ్ బంగారు జయచంద్ర, రామాంజినేయులు, నాగరాజు, ధనుంజయ, చెన్నకేశవులు, తిమ్మారెడ్డి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీదే


ఎన్నికల ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్ రెడ్డి

ప్యాపిలి: గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీదే అని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అల్లుడు కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరి, ఉప సర్పంచ్ జమాల్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండారెడ్డి, రంజాన్, చోటా జమాల్, రాముడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, బాలమద్దయ్య, కుల్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

